www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం 25, ఆగస్టు 2024 పేజీలు : 4



మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి.. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

2లో..

# పెద్ద నాయకులు వస్తేనే గుంతలు పూడ్చుతారా ?

- అది కూడా ముచ్చటగా మూడు గుంతలు మాత్రమే
- నాయకులు చొప్పదండి పట్టణానికి వస్తున్నారని 20 రోజుల క్రితం గుంతలు పూడ్చి ఫొటోలకు ఫోజులు
- నిత్యం ప్రయాణించే ప్రయాణికుల పరిస్థితి ఏంటి?
- గుంతల్లో వాహనాలు పాడవుతున్న వైనం
- చొప్పదండి పట్టణంలోనే అంబేద్కర్ చౌరస్తా నుంచి కొలిమీకుంట, రుక్మాపూర్ వరకు ఎన్నో గుంతలు
- రెండేళ్ల క్రితమే రోడ్డు మరమ్మతు నిధులు మంజూరు చేయించిన నాటి ఎమ్మెల్యే
- కంకరతో పూడ్చడంతో మళ్లీ ఏర్పడుతున్న గుంతలు

కరీంనగర్ నుండి చొప్పదండి -ధర్మారం- లక్సెట్టి పేట వెళ్ళే ప్రదాన రహదారిలో ముఖ్యంగా చొప్పదండి మండలంలో చొప్పదండి నుండి రుక్మపూర్ వరకు ప్రదాన రహదారి గత రెండు సంవచ్చరాల నుండి గుంతలు పడి ఆద్వన్నము గా తయారు అయి ప్రమాధాలకు నిలయం గా మారింది .చొప్పదండి పట్టణంలోని సబ్ స్టేషన్ సమీపంలో , సబ్ స్టేషన్ దాటిన తర్వాత భారత్ పెట్రోల్ పంప్ వచ్చే ముందు , ఝూన్సీ స్కూల్ వచ్చే ముందు , అలాగే కొలిమీకుంట గ్రామం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వచ్చే దగ్గర, రుక్మపూర్ గ్రామం రాకముందు ఈ యొక్క ప్రదాన రహదారి పెద్ద పెద్ద గుంతలు అయి ప్రమాదకరం గా తయారు అయ్యింది. ఈ యొక్క రోడ్డు పై గత రెండు సంవసచ్చరాల నుండి ఎన్నో ప్రమాదాలు జరిగి ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు మరణించారు. అలాగే చాలా మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కూడా అయినాయి .అయినప్పటికీ ఈయొక్క రోడ్డు మరమ్మత్తుని ఏ నాయకుడు కూడా పట్టించుకోలేదు. అయితే గత రెండు సంవసచ్చరాల క్రితం కొలిమీకుంట నుండి రోడ్డు మరమ్మతులు చేపడుతున్నామని , అలాగే ,మరమ్మతు పనులు ప్రారంభిస్తున్నామని కొబ్బరి కాయలు కూడా కొట్టి అప్పటి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చిత్ర పటానికి పాలాభిషేకాలు కూడా నిర్వహించారు .

- చొప్పదండి /కరీంనగర్,( అక్షరం న్యూస్)






2లో..

## ప్రమాదవశాత్తు మహిళా రైతు మృతి

- బతుకుతెరువు కొరకు సౌదీ అరేబియాకు వెళ్లిన భర్త
- భర్త సౌదీ అరేబియా నుండి రావడానికి సహకరించిన కేంద్రమంత్రి బండి సంజయ్ స్థానిక కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్
- కృతజ్ఞతలు తెలిపిన ముష్టిపెల్లి గ్రామ ప్రజలు





2లో..



## వాటర్ ప్లాంట్ నీటి శుద్ధతపై పట్టింపులేవి?

- అపరిశుభ్ర క్యాన్‌లలో సరఫరా
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు


2లో..

## గంజాయి మత్తులో యువకుడి హల్‌చల్

- యువకుడి వద్ద గంజాయి లభ్యం..!
- పోలీసులకు అప్పగించిన కాలనీవాసులు

2లో..






# పెద్ద నాయకులు వస్తేనే గుంతలు పూడ్చుతారా ?

(మొదటి పేజీ తరువాయి)

మరి ఎక్కడ అయితే కొబ్బరి కాయలు కొట్టి పాలాభిషేకాలు నిర్వహించారో అక్కడే ఇప్పుడు పెద్ద పెద్ద గుంతలు తయారు అయి కొలిమీకుంటలో రోడ్డు పై వెళ్ళే వాహన దారులకు ప్రమాధకారం గా తయారు అయింది. అయితే ఈ నెల ఆగస్ట్ 3 వ తేదీన చొప్పదండి పట్టణంలో జరిగే ఒక ప్రైవేట్ కార్యక్రమంకీ రాష్ట్రం లోని పెద్ద పెద్ద నాయకులు, మంత్రులు , ఎమ్మెల్యేలు , నాయకులు వస్తారని ఈ కార్యక్రమము కి రెండు రోజుల ముందు చొప్పదండి మండల , పట్టణ అదికార పార్టీ నాయకలు గుమ్లాపూర్ చౌరస్తా సమీపం లోని ప్రదాన రహదారి వద్దకు వెళ్ళి గుంతల మయం అయిన ప్రదాన రోడ్డును పరిశీలిచి , పరిశీలలించినట్లు ఫోటోలు దిగి రోడ్డు ను మరమ్మతు చేపిస్తాము అని చొప్పదండి పట్టణ, మండలం లో వుండే వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేశారు,. ఈయొక్క వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు తో నిజంగానే ఈయొక్క గుంతల మాయం గా మారిన రోడ్డు ఈ విధముగా అయినా శాశ్వత మరమ్మతు అవుతుంది అని చొప్పదండి పట్టణ, మండల ప్రజలు ఎంతగానో సంతోషపడ్డారు . కానీ తీరా చూస్తే గుమ్లాపూర్ క్రాసింగ్ లోని ప్రదాన రహదారి పై వున్న గుంతలలో ముచ్చట గా మూడు గుంతల్లో కంకర తో పూడ్చినారు . ముచ్చటగా మూడు గుంతల్లో కూడా కంకరను పోసి రోడ్డు రోలర్ తో గట్టి పడేలా చదును చేయకుండా కేవలం గుంతల్లో కంకర పోయటం వలన కూడా ఒక అయిదారు రోజుల వరకు పెద్ద వాహనాలు అనగా లారీలు , బస్సులు వెళ్ళినప్పుడు ఈయొక్క మూడు గుంత ల్లో పోసిన కంకర ఎగిరి పక్క నుండి వెళ్తున్న ద్విచక్ర వాహణదారులపై కంకర రాళ్ళు పడ్డాయి . పెద్ద పెద్ద రాష్ట్ర స్థాయి నాయకులు వస్తున్నారని గుంతలు పుడపిచ్చిన వారు ముచ్చటగా మూడు గుంటల్లోనే కంకర పుడ్చటం ఏమిటి అసలు అని ప్రజలు అనుకుంటున్నారు . మరి చొప్పదండి నుండి రూక్మపూర్ వరకు ప్రమాద కరంగా ప్రదాన రహదారి పై గుంతలు వున్నపూడు కేవలం మూడు గుంత ల్లో కంకర పోయించటం ఇదెక్కడి విడ్డూరం ఏమిటి అని ప్రజలు అనుకుంటున్నారు . మరి నిత్యం ఈ రహదారి పై వెళ్తున్న వాహనదారులకు ప్రమాదాలు జరిగినా రోడ్డుని పరిశీలించని వారు కేవలం పెద్ద పెద్ద నాయకులు వస్తున్నారని రోడ్డుని పరిశీలించటం ఏమిటని ప్రజలు అనుకుంటున్నారు. ఈయొక్క గుంతలని అప్పటి మందము కంకర తో పుడ్చటం వలన కొన్ని రోజులకే కంకర పోయి మళ్ళీ గుంతలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికి అయినా స్థానిక ప్రజా ప్రతినిధులు, అలాగే అధికారులు స్పందించి ఈయొక్క ప్రధాన రహదారి పై వున్న గుంతలను పుడ్చటం కాకుండా శాశ్వతం గా మరమ్మతు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.









# అంతరించిపోతున్న హస్త కళలు...

**- కూలి పనికి పోతున్న కళాకారులు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ ఆగస్టు 24 / అక్షర న్యూస్ :** భారతదేశంలో రాజుల కాలం నుండి కళాకారులకు ఎంతో ప్రాతినిధ్యం ఇస్తూ వస్తూ ఉండేవారు. హస్త కళ నే జీవనాధారంగా జీవిస్తూ వస్తూ ఉండేవారు. ఒకప్పుడు తమ అభిమాన నాయకులు, ప్రజా ప్రతినిధులు సమావేశాలు గాని, రోడ్షోలు గాని నిర్వహిస్తే గుడ్డ బ్యానర్ పై తమ అభిమాన నాయకుల పేర్లను స్వాగతాంజలిగా ఆర్టిస్టులతో వ్రాయించుకునేవారు. అది కాక రాజకీయ నాయకులు శంకుస్థాపనలు చేయాలన్న శిలాఫలకాలపై ఆర్టిస్టులే చేతులతో చెక్కేవారు. రాను రాను రోజులలో టెక్నాలజీ పెరగడంతో చేతి వ్రాతలకు ఆదరణ లేకపోవడంతో ఎంతో మహెూన్నతంగా జీవించిన కళాకారులు నేడు జీవనోపాధి కోసం కూలి పనికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది అని స్థానిక సీనియర్ ఆర్టిస్ట్ వెంకట్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆసక్తితో చదువుకునే రోజుల నుంచి నేర్చుకున్న కళకు నేడు విలువ లేకుండా పోయిందని భార్య పిల్లలను





బ్రతికించుకోవడమే భారంగా మారి చాలీచాలని కూలి జీతాలతో చాలా కష్టంగా ఉందని ఎన్ని ప్రభుత్వాలు మారినా వాగ్దానాల వరకే పరిమితమయ్యారని, ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి కళాకారులకు జీవనోపాధి కల్పించాలని, బ్యాంకులలో రుణాలు ఇప్పించి చిరు వ్యాపారాలు పెట్టుకునే విధంగా సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# వాటర్ ప్లాంట్ నీటి శుద్ధతపై పట్టింపులేవి?

**శంకరపట్నం /కరీంనగర్ / సెప్టెంబర్ 8(అక్షరం న్యూస్):** శంకరపట్నం మండల కేంద్రంలోని ,గ్రామాలలో వాటర్ ప్లాంటు వెలసి రోజంతా రయ్యరయ్యమని ఆటోలలో క్యానుల నింపుకొని గ్రామాలలో వాడ,వాడలలో,పల్లెలదాకా నీటిని నిర్ణీత రేటు కంటే ఎక్కువ మొత్తానికి అమ్ముతూ కొందరు సొమ్ముచేసుకుంటున్నారు.కాగా మండల కేంద్రాలలో మొదలు పల్లెలలో కూడా ఎటువంటి అనుమతులు లేక వాటర్ ప్లాంట్లను కొంతమంది ఏర్పాటు చేసుకుని,వాటర్ టెస్టులు కూడా చేయించని నీటిని దర్జాగా అమ్ముకుంటున్నారు.ప్రమాణాలకు తిలోదకా లిచ్చి,నీటి రుచి కోసం విచ్చలవిడిగా కెమికల్స్ కలుపుతూ,జనాలకేమైనా మాకేందనే ధీమాతో సహజవనరైన నీటిని ఆర్థిక వనరుగా మార్చుకుని మూడు పువ్వులు,ఆరుకాయలుగా,తమ వ్యాపారాన్ని విస్తృతపర్చుకుంటున్నారు.అధికారుల కనీస పర్యవేక్షణ లేక మండలంలోని కొన్నిచోట్ల ఓపెన్ వ్యవసాయ బావుల నీటినే ప్యూరిఫై చేసి,మినరల్ వాటర్ గా పల్లెల్లో అమ్ముకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు.ఈ వర్షాకాలం సీజన్లో బావుల్లో కలిసిన వరద,మురికి,కలుషిత నీటిని మామూలు మిషనరీల సాయంతో ఆమ్యమ్యపు శుద్ధి చేసిన నీటిని తాగి ప్రజలు వైరల్ ఫీవర్లు,టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాలు సోకి రోగాలబారినపడుతు న్నారు.సంబంధిత మండల, డివిజన్, జిల్లా అధికారుల తనిఖీలు లేక,అను మతులున్నాయా?లేవా?అని అడిగే నాధులు లేక కల్తీ మినరల్ నీటి మహమ్మారికి ప్రజల ఆయష్షు క్షీణించి,రకరకాల ఒంటి నొప్పులకు, వాపులకు, జ్వరాలకు లోనవుతున్నారు.ఇకనైనా అధికార యంత్రాంగం మేల్కొని,అనుమతులు లేని వ్యాపార జలశుద్ధి కేంద్రాలను మూయించి,మినరల్ వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతగా పిల్లలకు అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చౌక ధరల షాపులకు సంబంధించి రేషన్ బియ్యం పంపిణీ, ప్రభుత్వ వసతి గృహాలకు, అంగన్వాడీ లకు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం పంపిణీ విషయమై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, సన్న బియ్యం నాణ్యత విషయంలో అధికారులు పరిశీలన చేయాలన్నారు. బియ్యం భద్రపరచడం, ఎంఎల్ఎస్ పాయింట్ నుండి వసతి గృహాలకు చేరవేయడంపై సూచనలు చేశారు. చౌక ధరల షాపుల డీలర్లు సమయ పాలన పాటించాలని, షాపు నందు స్టాక్ బోర్డు, స్టాక్ రిజిష్టర్, డీలర్ యొక్క లైసెన్స్ ప్రదర్శించాలని ఆయన తెలిపారు. ప్రతి మూడు నెలలకు జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశం చేపట్టి ఆదేశాల అమలుపై సమీక్ష చేయనున్నట్లు, అతిక్రమించి వారిపై చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం జిల్లాలోని ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీ లతో సమావేశం చేపట్టి, వినియోగదారులకు ఆన్ లైన్ గ్యాస్ బుకింగ్ చేసుకున్న వెంటనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర నే తీసుకోవాలని, అధికంగా వసూలు చేయకూడదని అన్నారు. అనంతరం పెట్రోల్ బంకు యజమానులు, కంపెనీల సేల్స్ అధికారులతో వియోయోగదారులు ఎదుకొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ప్రతి బంకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా 'బి' ఫారం లైసెన్సు కలిగియుండి, లీగల్ మెట్రాలజీ వారి అనుమతి పత్రం, ఎక్స్ ప్లోజివ్ లైసెన్సు అనుమతి పత్రాలు కలిగివుండాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్టాక్ బోర్డ్, నేమ్ బోర్డు, సేల్స్ అధికారి సెల్ నెంబర్, నో స్మోకింగ్ బోర్డు ప్రదర్శించాలన్నారు. ప్రతి బంకు లో మరుగుదొడ్లు వినియోగదారులకు ఉపయోగపడేలా శుభ్రంగా ఉంచాలన్నారు. ఉచితంగా గాలి మిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు బాణోత్ ప్రమీల, ఆవుల శిరీష, సంబంధిత షాపుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో యువకుడి హల్‌చల్

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 24(అక్షరం న్యూస్):** గంజాయి మత్తులో ఓ యువకుడు హల్చల్ చేశాడు. స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించిన ఈ సంఘటన భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కరీంనగర్ కు చెందిన ఓ యువకుడు శనివారం ముల్కనూర్ అంగడికి తన స్నేహితుడితో ప్లాస్టిక్ బుట్టలు అమ్ముకోవడానికి వచ్చాడు. సాయంత్రం గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో గల ఓ కిరాణా షాపులో వాటర్ బాటిల్ కొనుగోలు చేసి, అదే షాపులో డబ్బులు దొంగలించినట్లు కాలనీవాసులు తెలిపారు. మరి కొద్దిసేపటికి కాలనీలోకి వచ్చిన ఆ యువకుడిన్ని కాలనీవాసులు అడ్డగించి, వివరాలు అడిగారు. ఎంతకీ చెప్పకపోవడంతో యువకుడు మత్తులో ఉన్నట్లు గ్రహించిన స్థానికులు, తనిఖీ చేయగా యువకుడి వద్ద గంజాయి లభ్యమయింది. వెంటనే ముల్కనూర్ పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఆ యువకుడిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ప్రమాదవశాత్తు మహిళా రైతు మృతి

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 24 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల మున్సిపల్ పరిధి పదవ వార్డు లోని ముష్టిపెల్లికి చెందిన చీమల సంతోషిని అనే మహిళ రైతు గురువారం రోజున సాయంత్రం పొలం పనులు ముగించుకుని, ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు బాయిలో పడి మరణించింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు 9 సంవత్సరముల కృత్తిక కూతురు, 6 సంవత్సరాల విహాంత్ కుమారుడు ఉన్నారు. మృతురాలి భర్త చీమల మహేష్ యాదవ్ బతుకుదెరువు కోసం ఎడారి దేశమైన సౌది అరేబియా వెళ్ళాడు. భార్య మరణ వార్త తెలుసుకొని ఇంటికి రావాలనుకునే సమయానికి సౌదీ అరేబియాలో శుక్ర, శని వారాలు సెలవులు కావడం వలన మృతురాలి భర్త మహేష్ వీలు కావడం లేదని తెలపడంతో ఈ విషయం స్థానిక బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కి ఇట్టి విషయాన్ని తెలపడంతో వెంటనే స్పందించి సౌదీలోని ఉన్న ఇండియా రాయబార కార్యాలయం ఎంబీసీ తో మాట్లాడి మహేష్ యాదవ్ స్వగ్రామం రావడానికి కృషీ చేశారు. దినికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి మరియు స్థానిక బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్ కు ముష్టిపెల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లారెడ్డి ఏడీఏగా లక్ష్మి ప్రసన్న



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఆగస్టు 24/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా లక్ష్మీ ప్రసన్న శనివారం బాధ్యతలు చేపట్టారు ఇప్పటి వ రకు ఏడి ఏ గా వీరస్వామి ఇన్చార్జిగా తమ బాధ్యతలను నిర్వహించారు వీరస్వామిబ దిలీ కాగా ఆమె కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి బదిలీపై వచ్చారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్ /చిగురుమామిడి/ఆగస్టు 24 (అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాల లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు, పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో ఆకట్టుకున్నారు. బుడిబుడి నడకలతో చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణ ఆకట్టుకుంది. భక్తి గీతాలు పాడి, నృత్య ప్రదర్శనలు చేశారు. బాల బాలికలు పోటీలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ పిల్లల్ని చిన్ని కృష్ణుడు, గోపికల రూపం లో చూసుకుని తల్లిదండ్రులు మురిసి పోయారు. చేతిలో పిల్లనగ్రోవి, తలలో నెమలి పింఛాలతో అలరించారు. అనంతరం చిన్నికృష్ణ లు ఉట్టి కొట్టారు. ఉట్టి కొట్టిన చిన్ని కృష్ణునికి(విద్యార్థికి) నగదు రూపంలో బహుమానంగా పాఠశాల యాజమాన్యం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ.. కృష్ణాష్టమి వేడుకలు విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, వారిలో ఐక్యత సహకార భావాలను పెంపొందించడంలో కూడా సహాయపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కూన సంపత్,ఉపాధ్యాయులు,స్వాగతక,మైకెల్, రమ్య,శైలజ, జేరిన బేగం, సంధ్య, జ్యోతి, సంగీత, సన, సమత, సావిత్రి , విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ క్రిష్ణవేణి పాఠశాలలో..



**చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 24 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి లోని శ్రీ కృష్ణవేణీ హైస్కూలు లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రాధ గోపికమ్మల, వివిధ సార్కృతిక వేషధారణలతో అలరించారు.ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు .ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి ప్రాముఖ్యతని విద్యార్థులకి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాంభరాజ్,మేడి శంబయ్యగౌడ్, ఉపాధ్యయుని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఎంపీ వద్దిరాజు,విప్ ఆది మున్నూరుకాపులకు పిలుపు



**ఖమ్మం/ వైరా ఆగస్టు 24 (అక్షరంన్యూస్):** మున్నూరుకాపులందరం రాజకీయాలకు అతీతంగా మరింత ఐకమత్యంతో ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.మనమంతా సంఘటితంగా ఉండడం ద్వారానే న్యాయమైన హక్కుల్ని, డిమాండ్స్ ను సాధించుకోగల్గుతామ న్నారు. మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ శనివారం నగరంలోని రాజరాజేశ్వరీ గార్డెన్స్ హాలులో అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్, అపెక్స్ కౌన్సిల్ ఛైర్మన్ ఆది శ్రీనివాస్, కన్వీనర్ సర్ధార్ పుటం పురుషోత్తమ రావులు మాట్లాడారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,

చాలా కాలంగా మనం కోరుతున్న మున్నూరుకాపు కార్పోరేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసి బడ్జెట్లో 50కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపారు.అవసరమయితే మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మనకు మంత్రివర్గంలో చోటు లేకపోవడం విచారకరమన్నారు.త్వరలో రుగుతుందనుకుంటున్న మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపు బిడ్డకు తప్పకుండా అవకాశం వస్తుందని భావిస్తున్నానన్నారు.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అపెక్స్ కౌన్సిల్ గౌరవ ఛైర్మన్ గా కొనసాగేందుకు అంగీకరించడం పట్ల సమావేశం హర్షం ప్రకటించింది.కార్పోరేషన్ ఏర్పాటు చేసి 50కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అపెక్స్ కౌన్సిల్ కృతజ్ఞతలు తెలిపింది. మంత్రి వర్గములో మున్నూరు కాపులకు స్థానం కలిపించాలని కోరింది, బడుగు బలహీన వర్గాల ఆరాధ్యుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్ గారి విగ్రహాన్ని నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయాల్సిందిగా సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.సంఘం క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా సుంకరి బాలకిషన్, సంఘానికి చెందిన వివిధ కుల సంఘాలను సమన్వయము చేసే బాధ్యత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి అప్పగిస్తూ సబ్ కమిటీ కన్వీనర్ బాధ్యత లు అప్పగిస్తూ అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం చేయడం జరిగింది .సంఘం జిల్లా శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గాలు, అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్ లు, మండల అధ్యక్షులు, కోఆర్డినేటర్ లతో విస్తృత స్థాయి సమావేశాన్ని అపెక్స్ కౌన్సిల్ త్వరలో ఏర్పాటు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది.ఈ సమావేశంలో కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు సీ.విఠల్,రౌతు కనకయ్య,మీసాల చంద్రయ్య, సుంకరి బాలకిషన్ రావు సభ్యులు శ్రీరామ్ చక్రవర్తి, సత్తుమల్లేషం మణికొండ వెంకటేశ్వర్లు, మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు, మామిండ్ల అంజయ్య, అనిల్ లవంగాల, వెంగల రమేష్, విష్ణు జగతి,ఆవుల రామారావు, కొత్త లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 24/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్లో పివిట్టి కాలనీ డాక్టర్ కాలనీలలో రూ.53 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ పైప్ లైన్, నర్సారెడ్డి కాలనీ, రాధానగర్ ఫేస్ 2 లో రూ.60 లక్షలతో నూతన సిసి రోడ్ పనులు, పద్మశ్రీ కాలనీలో రూ.50 లక్షలతో నూతన పార్క్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పనిచేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలను దశల వారిగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అన్ని మున్సిపాలిటీలకు కావాల్సిన నిధులను తెప్పించి మౌలిక సదుపాయాలను చేరువ చేస్తామన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలైన మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పార్కులు, క్రీడా ప్రాంగణాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని వివరించారు. కార్పొరేషన్ లో అన్ని పనులను దశలవారీగా ప్రణాళిక బద్ధంగా చేపడతామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్, కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, మహేందర్ గౌడ్, సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, కమిషనర్ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్‌టీయూటీఎస్ రామగుండం మండల నూతన కార్యవర్గం





**జ్యోతి నగర్ ఆగస్టు 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పి ఆర్ టీ యూ టీ ఎస్ రామగుండం మండల సర్వ సభ్య సమావేశంలో సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రామగుండం మండల నూతన అధ్యక్షులుగా తాండ్ర ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా పర్లపెల్లి రఘుబాబు ఎన్నికయ్యారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించే విధంగా పిఆర్టియు సంఘం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఇంకా పి ఆర్ టి యు టి ఎస్ రామగుండం మండల నూతన కార్యవర్గంలో అసోసియేట్ అధ్యక్షులు గా : సంపత్ రావు, మహిళా ఉపాధ్యక్షులుగా :వేల్పుల సంగీత, ఉపాధ్యక్షులుగా :గోపిక్రిష్ణ, మహిళా కార్యదర్శిగా:నిఖత్ ఫాతిమా, కార్యదర్శి సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో రామగుండం మండలంలో ఉపాధ్యాయులకు సేవలు అందించి ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అదే విదంగా బదిలీలలో వేరే మండలాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు మండల శాఖ పక్షాన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రావు, రాజన్న సతీష్ బాబు, రఘు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరీ మాత విగ్రహ ప్రతిస్టాపన వార్షికోత్సవం

**చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 24 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం రోజున చొప్పదండి లోని వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయం యొక్క 24వ విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. 108 కలశాల తో మార్కెట్ రోడ్ లోని భక్తాంజనేయ దేవాలయం నుండి వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయం, వైశ్యభవన్ వరకు శోభాయాత్ర నిర్వహించి 108 కలశాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పూలు, పండ్ల తో అమ్మవారికి అలంకరణ చేసి వాసవి మాత చాలీసా పారాయణము చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# నవ జ్యోతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -24(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండల కేంద్రం లో నవజ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు గోపికల వేషధారణలో అలరించారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారి కృష్ణులు ఉట్టికొట్టే తీరు అందర్నీ అలరించింది. .చిన్న పిల్లందరూ బాల కృష్ణుడు, గోపికల వేష ధారణతో తమ ముద్దు ముద్దు మాటలతో చూపరులను ఆకర్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆటపాటలతో అలరించారు.. రాధాకృష్ణులుగా చిన్నారులు సందడి చేశారు.. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే జె ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు, పండుగ విశిష్టతల గురించి తెలియచెప్పాల్సిన అవసరం హిందూ సంప్రదాయాలను మరవకుండా గుర్తుంచుకోవడానికి ప్రతీకగా పాఠశాలలో ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలను జరుపుకుంటామన్నారు. చిన్నారులు ఉట్టి కొడుతున్న దృశ్యాలు కనువిందు చేశాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు













## వెదురుగట్టలో జరిగిన శుక్రవారం సభ కార్యక్రమం



**చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 24 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం లోని వెదురుగట్ట లోని 3 వ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ ను నిర్వహించారు. ఈ శుక్రవారం సభలో ప్రతి నెల పిల్లల బరువులను అంగన్వాడీ కేంద్రం లోనే తీపించుకోవాలని తల్లులకి చెప్పారు. ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లి దండ్రులకు పిల్లల యొక్క బరువు, ఎత్తు గురించి తెలిపినారు. గర్భిణీ స్త్రీలను, బాలింతలను అంగన్వాడీ కేంద్రం లోనే తిని వెళ్లాలని వారికీ చెప్పారు. ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శశికిరణ్మయి, స్థానిక అంగన్వాడీ టీచర్ రమా దేవి, పిల్లలు, తల్లులు హాజరు అయినారు.

## గీర్వాణి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 24 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాల లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. అబ్బాయిలు శ్రీకృష్ణుని, అమ్మాయిలు గోపికమ్మ వేషధారణలతో కన్నుల పండుగగా పాల్గొన్నారు . చిలిపి చిలిపి చేష్టలతో ప్రేమ, ఆప్యాయతలకు నిదర్శనం రాధాకృష్ణులు అనేలాగా చిన్నారులు రంగురంగుల సాంప్రదాయ దుస్తులు ధరించి ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అందుర్తి లత, పాఠశాల డైరెక్టర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, కీర్తిప్రియ, సిరి చందన, అక్షయ, హైమావతి, సంజన అనూష, అరుణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 24/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బ్రిలియంట్ కృష్ణవేణి ప్రైవేట్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘ నంగా నిర్వహించారు ఉదయం నుండే ఆ యా పాఠశాలలను అలంకరించి వేడుకల ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వేసిన వే షధారణలుఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా చిన్ని కృష్ణుని వేషధారణ లో విద్యార్థిని,విద్యార్థులు ఎంతగానో ఆక ట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా ర్థినివిద్యార్థులు ఎంతో ఆనందోత్సవాల మ ధ్య సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆయాపాఠశాలల ప్రిన్సిపల్ నాగేశ్వర్ సునీల్ శర్మ ఉపాధ్యా యులువిద్యార్థులుతదితరులుపాల్గొన్నారు.